APTEL/26A5612

# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు — తెలుగు దినపత్రిక

అనంతపురం | శనివారం 12 సెప్టెంబర్ 2026 | సంపుటి : 1 | సంచిక : 75 | ఎడిటర్ : బిరే ఈశ్వరయ్య | పేజీలు : 8 | వెల : 2/-



## నేతన్నలకు ఊరట

- నూతన నేతన్న భరోసా పెన్షన్ దరఖాస్తులో కీలక నిబంధన మినహాయింపు
- 50 ఏళ్లు నిండిన నేతన్నలందరికీ పెన్షన్లు ఇస్తాం
- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

**అమరావతి**

నూతన నేతన్న భరోసా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకుంటున్న చేనేతలకు ఊరటనిచ్చేలా కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. నేతన్న భరోసా పథకం కింద పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే చేనేతలు బ్యాంకు స్టేట్ మెంట్ అందజేయాల్సిన అవసరం లేదని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. మాస్టర్ వీవర్ నుంచి వేతనాలు తీసుకున్న వివరాలు అందజేస్తే సరిపోతుందన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని రకాల పెన్షన్లు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల ఏడో తేదీ నుంచి వద్ధ్యాప్యం, వితంతు, - మిగతా3లో

## యథాతథంగా ఎక్సైజ్ ట్యాక్స్

- అక్టోబర్ 1 నుంచి కొత్త ఎక్సైజ్ పాలసీ
- 2026-27 ఎక్సైజ్ పాలసీ విడుదల
- దుకాణాల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరి
- 2026-27 మద్యం విధానంపై ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- మద్యం దుకాణాల మంజూరు, ఫీజుల విధివిధానాలపై మార్గదర్శకాలు విడుదల

**అమరావతి**

2026-27 ఎక్సైజ్ పాలసీపై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మద్యం దుకాణాల మంజూరు, ఫీజుల విధివిధానాలను ఖరారు చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ కొత్త ఎక్సైజ్ విధానం 2026 అక్టోబర్ 1 నుంచి 2027 సెప్టెంబర్ 30 వరకు అమల్లో ఉంటుంది. కొత్త పాలసీలో మద్యం దుకాణాల సంఖ్యను పెంచడం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 3,396 మద్యం దుకాణాలను ఓపెన్ కేటగిరీలో, మరో 340 దుకాణాలను కల్లుగీత కార్మికులకు రిజర్వ్‌డ్ కేటగిరీలో కేటాయించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రస్తుతం ఉన్న దుకాణాలకు వర్తిస్తున్న రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్‌ను యథాతథంగా కొనసాగించనున్నారు. ఓపెన్ కేటగిరీ దుకాణానికి రూ.60.5 లక్షలు : 50 వేలలోపు జనాభా ఉన్న ప్రాంతాల్లో ఓపెన్ కేటగిరీ దుకాణానికి రూ.60.5 లక్షలు, రిజర్వ్‌డ్ కేటగిరీకి రూ.30 లక్షల ఫీజును నిర్ణయించారు. 50 వేల నుంచి 5 లక్షల వరకు జనాభా ఉన్న ప్రాంతాల్లో ఓపెన్ కేటగిరీకి రూ.71 లక్షలు, రిజర్వ్‌డ్ కేటగిరీకి రూ.35 లక్షల ఫీజు వసూలు చేయనున్నారు. 5 లక్షలకు పైగా జనాభా ఉన్న నగరాలు, పట్టణాల్లో ఓపెన్ కేటగిరీ దుకాణానికి రూ.93.5 లక్షలు, రిజర్వ్‌డ్ కేటగిరీకి రూ.46.8 లక్షల ఫీజు నిర్ణయించారు. పర్మిట్ రూమ్‌లకు రూ.5 లక్షలు : అదేవిధంగా పర్మిట్ రూమ్‌లకు - మిగతా3లో



### ఢిల్లీ నుంచి అగ్రదేశాలకు పుతిన్ సవాల్

- 'బ్రిక్స్' బలమెంతో చెప్పిన రష్యా అధ్యక్షుడు!
- ప్రపంచ జీడీపీలో బ్రిక్స్ వాటా 40 శాతానికి పైగా ఉందన్న పుతిన్



### యువత నిజాయతీగా కష్టపడుతున్నప్పటికీ, ఈ వ్యవస్థ వారిని నిరాశపరుస్తోంది

- విద్యా వ్యవస్థలో జరుగుతున్న పేపర్‌లీక్, అధిక ఫీజుల గురించి ఎక్స్ వేదికగా రాహుల్ విమర్శలు
- వ్యవస్థను మార్చాలంటే ప్రతి విద్యార్థి స్వరాన్ని వినడం అత్యవసరమన్న ప్రతిపక్షనేత



### స్టార్టప్‌ల కోసం భారత్‌లో ప్రపంచస్థాయి ఎకోసిస్టమ్

- బ్రిక్స్ దేశాలు దీన్ని వాడుకోవచ్చు: మోదీ
- ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యపర ఆంక్షలు పెరుగుతుంటే, భారత్ ఆర్థిక బంధాల్ని బలోపేతం చేస్తుందన్న మోదీ
- వ్యాపార భాగస్వామ్యాలే వెన్నెముక అని ప్రస్తావించిన పుతిన్
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఉందన్న ఇరాన్ అధ్యక్షుడు
- ప్రపంచ జీడీపీతో పోలిస్తే బ్రిక్స్ దేశాల ఆర్థిక వృద్ధి రెట్టింపు వేగంతో దూసుకెళ్తోంది

## డీఎస్సీపై జగన్ విషం కక్కడం బాధాకరం

- మాజీ సీఎం జగన్‌కు డీఎస్సీకి, ఏపీపీఎస్సీకి తేడా తెలుసా?
- డీఎస్సీపై వైఎస్సార్సీపీ ఆరోపణలపై ఎక్స్ వేదికగా స్పందించిన మంత్రి లోకేశ్
- కోర్టు చివాట్లు పెట్టినా జగన్‌లో మార్పు రాలేదు
- ఉపాధ్యాయులను బెదిరించే ధోరణిలో మాట్లాడటం సరికాదు



**అమరావతి**

మాజీ సీఎం జగన్‌కు డీఎస్సీకి, ఏపీపీఎస్సీకి తేడా తెలుసా? అని మంత్రి లోకేశ్ ప్రశ్నించారు. డీఎస్సీ ప్రక్రియపై జగన్ విషం కక్కడం చాలా బాధాకరమని మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. వైఎస్సార్సీపీ ఆరోపణలపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన వీడియో విడుదల చేశారు. కోర్టు చివాట్లు పెట్టినా జగన్‌లో మార్పు రాలేదన్నారు. ఉపాధ్యాయులను బెదిరించే ధోరణిలో మాట్లాడటం సరికాదని, వారి జోలికొస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. యువగళం పాదయాత్రలో నిరుద్యోగ యువత కష్టాలు చూశానన్న లోకేశ్, ఏటా 3 వేల డీఎస్సీ పోస్టులు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. ఐదేళ్లలో సుమారు 30 వేల టీచర్లు భర్తీ చేస్తామని తేల్చి చెప్పారు. - మిగతా3లో

## దస్త్రాల పరిష్కారంలో జాప్యం వద్దు



- సీఎం చంద్రబాబు సమీక్షకు అధికారుల డుమ్మా
- వివరణ తీసుకోవాలంటూ సీఎస్‌కు సీఎం ఆదేశం
- మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లు వెంటనే పరిష్కరించాలి
- స్వర్ణ గ్రామ, వార్డు సిబ్బంది జాబ్‌ఛార్ట్ సిద్ధం చేయండి
- 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు
- డ్రోన్లతో వైద్యం, వ్యర్థాలతో సంపద..
- ఏపీ కలెక్టర్ల బెస్ట్ ఐడియాలు!

**అమరావతి**

సీఎం చంద్రబాబు అధ్యక్షతన రెండు రోజులుగా జరుగుతున్న కలెక్టర్ల సమావేశానికి పలువురు అధికారులు డుమ్మా కొట్టారు. దీంతో సీఎం ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆ అధికారుల నుంచి వివరణ తీసుకోవాలని సీఎస్ విజయానంద్‌ను ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వంలో పాలన వేగంగా సాగాలంటే దస్త్రాల పరిష్కరించడంలో జాప్యం ఉండకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లు దస్త్రాలను త్వరితగతిన క్లియర్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఫైళ్లను సకాలంలో క్లియర్ చేయకుండా జాప్యం చేస్తున్న అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజులు లేదా అంతకంటే తక్కువ సమయంలో ఫైళ్లను క్లియర్ చేసిన అధికారులను ప్రశంసించిన సీఎం.. గంటల్లోనే ఫైళ్లను క్లియర్ చేసిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. నాలుగు రోజుల సమయం తీసుకుంటున్న మంత్రులు ఫైళ్ల క్లియరెన్స్‌ను వేగవంతం చేయాలని సూచించారు. కలెక్టర్ల సదస్సుకు కొందరు అధికారులు హాజరుకాకపోవడంపై సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారుల గైర్హాజరుపై వివరణ తీసుకోవాలని సీఎస్ సాయి ప్రసాద్‌ను ఆదేశించారు. - మిగతా3లో

### బ్రిక్స్ సదస్సు సర్వం సిద్ధం

- ఏఐ నుంచి వాణిజ్యం వరకు వీటిపైనే ఫుల్ ఫోకస్!
- శని, ఆదివారాల్లో జరిగే 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాలకు సర్వం సిద్ధం
- ఈ మెగా సదస్సుకు హాజరుకానున్న ప్రపంచంలోని పలుదేశాల అగ్రనేతలు
- ముఖ్యంగా చైనా అధినేత జిన్‌పింగ్ ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత్‌కు రానుండటం ఆసక్తి



### 'భారత్- రష్యా బంధానికి పునాది వేసింది నెహ్రూనే'

- కాంగ్రెస్ తీవ్ర వ్యాఖ్యలు- బీజేపీ కౌంటర్!
- రష్యాతో మైత్రి క్రెడిట్‌కు సంబంధించి కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం
- రష్యాతో బలమైన సంబంధాలకు నెహ్రూనే కారణమంటున్న కాంగ్రెస్
- దేశాన్ని కాంగ్రెస్ ముంచితే మోదీ నిర్మించారని బీజేపీ కౌంటర్!

## పల్లెల దారిపై ...
## పల్లెకు దుద్దుకుంట సవాల్..!!

.....ఆ రోడ్డు ను హైవే చేస్తే... రాజకీయ సన్యాసం..!!

లోకల్ బాడీలో... మన బాడీ స్టాంగ్ చేసుకుందాం.

...పుట్టపర్తిలో వైఎస్సార్సీపీ విస్తృతస్థాయి సమావేశం

....కూటమి పాలన వైఫల్యాలపై పోస్టర్ల ఆవిష్కరణ

.....2029లో జగన్ సీఎం అవుతారు - మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి




# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు


# రాయల సీమ



అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

# కరువు నేలలకు కొత్త జీవం..!!

.....5,000 ఎకరాల్లో నేల పునరుజ్జీవనం.. 4,000 టన్నుల కార్బన్ ఉద్గారాల నివారణ లక్ష్యం

.....మల్బరీ వ్యర్థాలతో బయోచార్ తయారీకి వినూత్న ప్రణాళిక

....జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్

**పుట్టపర్తి డెస్క్ సెప్టెంబర్ 11 తెలుగు స్వరం.**

రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం జరిగిన 8వ జిల్లా కలెక్టర్ల సమావేశం రెండో రోజు కార్యక్రమంలో మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, శాఖల ఉన్నతాధికారుల సమక్షంలో 'ప్రాజెక్ట్ పునర్జీవనం పై శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ సమగ్ర వివరాలను అందించారు.శ్రీ సత్యసాయి జిల్లా తీవ్ర కరువు పరిస్థితులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో నీటి ఎద్దడి, నేలలో తేమ తగ్గుదల, వ్యవసాయ వ్యర్థాలను బహిరంగంగా కాల్చివేయడం వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో ప్రాజెక్ట్ పునర్జీవనాన్ని చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు.ఇటీవల జిల్లాలో 20,000 సాయిల్ హెల్త్ శాంపిల్స్ పరిశీలించగా, నేలలో సేంద్రీయ కార్బన్ శాతం కేవలం 0.38 శాతంగా నమోదైందని, సాధారణంగా ఇది 1 శాతానికి పైగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. నత్రజని స్థాయిలు తక్కువగా ఉండటంతో పాటు సూక్ష్మపోషకాల లోపం కూడా ఉన్నట్లు గుర్తించినట్లు వెల్లడించారు.

**5,000 ఎకరాల్లో నేల పునరుజ్జీవనం**

లిఐదేళ్ల ప్రాజెక్టులో భాగంగా 5,000 ఎకరాల్లో సాయిల్ రీజనరేషన్ సాధించడం, సుమారు 4,000 టన్నుల కార్బన్ డయాక్సైడ్ సమాన ఉద్గారాలను (జూ2వ) నివారించడం, గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధి అవకాశాలను మెరుగుపరచడం ప్రధాన లక్ష్యాలని కలెక్టర్ తెలిపారు.ప్రాజెక్టు తొలి ఏడాదిలో 1,000 టన్నుల బయోచార్ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.లిశ్రీ

**మల్బరీ వ్యర్థాలతో బయోచార్**

లిజిల్లాలోని సెరీకల్చర్ ప్రాంతాల్లో పట్టుపురుగుల మేత అనంతరం మిగిలే మల్బరీ కాండాలను ఛీూలు, స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా సేకరించనున్నట్లు తెలిపారు. సేకరించిన కాండాలను బహిరంగంగా ఎండబెట్టి సుమారు 15 శాతం తేమ స్థాయికి తీసుకువచ్చిన అనంతరం ప్రత్యేక కిల్న్లో నియంత్రిత, పరిమిత ఆక్సిజన్ వాతావరణంలో బయోచార్గా మారుస్తారు.తయారైన పోరస్ బయోచార్కు అవసరమైన బయో-ఇన్పుట్స్ను జోడించి సంవర్ధనం - మిగతా3లో







## చేనేత పెన్షన్‌లో...
## బ్యాంక్ స్టేట్‌మెంట్ మినహాయింపు ఇవ్వండి.

.....చేనేత కార్మికుల కోసం... మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప వినతి.

..... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి రాష్ట్ర ఐటీ ఒ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కోరిన నిమ్మల కిష్టప్ప.

**గోరంట్ల సెప్టెంబర్ 11 తెలుగు స్వరం.**



చేనేత కార్మికులకు అందించే చేనేత పెన్షన్ విషయంలో దరఖాస్తు ప్రక్రియలో బ్యాంక్ స్టేట్‌మెంట్ సమర్పించాలనే నిబంధనను మినహాయించాలని మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప కోరారు.మంగళగిరి లో జరుగుతున్న టీడీపీ రాష్ట్ర స్థాయి సమావేశం లో నిమ్మల కిష్టప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో చేనేత కార్మికులు ఎక్కువగా చిన్న ఆదాయంతో జీవనం సాగించే పేద కుటుంబాలకు చెందినవారని అయన అన్నారు. బ్యాంక్ స్టేట్‌మెంట్. జిఎస్టి వంటి అదనపు పత్రాల నిబంధన కారణంగా అర్హులైన చేనేత కార్మికులు పెన్షన్ పొందడంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది.కాబట్టి, చేనేత పెన్షన్‌కు సంబంధించిన జీవో/దరఖాస్తు నిబంధనల్లో బ్యాంక్ స్టేట్‌మెంట్, జిఎస్టి మినహాయింపు కల్పించి, అర్హతను చేనేత వృత్తి ఆధారంగా సులభతరం చేయాలని ఫోన్ ద్వారా సంప్రదించి కోరారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు మాజీ మంత్రి వర్యులు హిందూపురం మాజీ పార్లమెంట్ సభ్యులు నిమ్మల కిష్టప్ప అన్నారు.చేనేత కార్మికుల సంక్షేమమే మన లక్ష్యం అర్హులైన ప్రతి చేనేత కార్మికుడికి. న్యాయం చేద్దం అని హామీ ఇచ్చిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు,మరియు ఐటి ఒ విద్య శాఖ మంత్రి చేనేత కార్మికుల సమస్యలు పరిశీలించి న్యాయం చేద్దాం అని హామీ ఇచ్చినట్లు నిమ్మల కిష్టప్ప తెలిపారు.

# నేతన్నలకు ఊరట

నూతన నేతన్న భరోసా పెన్షన్ దరఖాస్తులో కీలక నిబంధన మినహాయింపు

బ్యాంకు ఖాతాల స్టేట్ మెంట్ ఇవ్వాల్సిన అవసరం లేదు

మాస్టర్ వీవర్ ధ్రువీకరణ పత్రం, వేతన వివరాలు అందిస్తే సరిపోతుంది

50 ఏళ్లు నిండిన నేతన్నలందరికీ పెన్షన్లు ఇస్తాం

అర్హులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు..

నేతన్నలకు ఆర్థిక మేలు చేకూర్చడమే సీఎం చంద్రబాబు లక్ష్యం

రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

**పెనుకొండ సెప్టెంబర్ 11 తెలుగు స్వరం:**



నూతన నేతన్న భరోసా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకుంటున్న చేనేతలకు ఊరటనిచ్చేలా కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. నేతన్న భరోసా పథకం కింద పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే చేనేతలు బ్యాంకు స్టేట్ మెంట్ అందజేయాల్సిన అవసరం లేదని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. మాస్టర్ వీవర్ నుంచి వేతనాలు తీసుకున్న వివరాలు అందజేస్తే సరిపోతుందన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని రకాల పెన్షన్లు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల ఏడో తేదీ నుంచి వృద్ధాప్యం, వితంతు, ఒంటరి మహిళ, దివ్యాంగులు, చేనేత సహా అన్ని రకాల పెన్షన్లకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో నేతన్న భరోసా పెన్షన్ కు దరఖాస్తు చేస్తుకుంటున్న నేతన్నలకు బ్యాంకు ఖాతాల స్టేట్ మెంట్ నిబంధన తీవ్ర ప్రతిబంధకంగా మారింది. మాస్టర్ వీవర్ దగ్గర పనిచేసే చేనేతలకు - మిగతా3లో

# దస్త్రాల పరిష్కారంలో జాప్యం వద్దు

-మొదటిపేజీ తరువాయి

ఐఏఎస్ అధికారుల 360 డిగ్రీల నివేదికను కూడా అందరి అభిప్రాయాలు తీసుకుని తయారు చేస్తామని తెలిపారు. కార్యదర్శులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ వచ్చినప్పుడే పనితీరును సవరించుకోగలమని చెప్పారు. అన్ని ప్రభుత్వ శాఖలు ఇక ఆన్‌లైన్ ద్వారానే ఫైళ్లను నిర్వహించాలని, ఇందుకు నెల రోజుల గడువు ఇస్తున్నామని తెలిపారు. మాన్యువల్ ఫైళ్లు నడిపితే ఇకపై తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు. మాన్యువల్ ఫైళ్ల నిర్వహణపై నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశిస్తూ.. ఈ అంశంపై మంత్రులు కూడా దష్టి పెట్టాలని సూచించారు. స్వర్ణవార్డు, గ్రామ కార్యాలయాలకు ఒక్కో ఈవీ సైకిల్ ఇవ్వాలి. స్వర్ణవార్డు, గ్రామ కార్యాలయాల్లో ఒక్కో ఉద్యోగికి ఒక్కో బాధ్యత మాత్రమే అప్పగించాలనే విధానం కష్టసాధ్యమైంది. కొంతమందిపై ఎక్కువ పని భారం ఉంటే.. మరికొందరికి చాలా తక్కువ పని ఉంటోంది. దీన్ని సరిచేసి రేషనలైజ్ చేయాలి. పనిభారం పెంచకుండా వివిధ బాధ్యతలను అప్పగించేలా చూడాలి. ప్రతి పంచాయతీ పరిధిలోని స్వర్ణ గ్రామ సిబ్బంది విధుల స్పష్టత కోసం జాబ్ ఛార్ట్ సిద్ధం చేయాలి" అని సీఎం ఆదేశించారు.

### డ్రోన్లతో వైద్యం, వ్యర్థాలతో సంపద.. ఏపీ కలెక్టర్ల బెస్ట్ ఐడియాలు!

ప్రజలకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో తాము చేపట్టిన వినూత్న కార్యక్రమాలను, వాటి ద్వారా సాధించిన సత్ఫలితాలను ఈ సదస్సులో వారు పంచుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 'ప్రాజెక్ట్ డ్రోన్' పేరుతో మారుమూల గిరిజన ప్రాంతాలకు డ్రోన్ల ద్వారా అత్యవసర ఔషధాలు, రక్త నమూనాలను సరఫరా చేస్తున్నట్లు కలెక్టర్ నిశాంతి వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఇప్పటికే 20 వేల మందికి ప్రయోజనం చేకూరిందని తెలిపారు. అనంతపురం జిల్లాలో 'స్కూల్స్ స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్' ద్వారా గ్రామీణ క్రీడాకారుల



ప్రతిభను వెలికితీస్తున్నట్లు కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. బాపట్ల జిల్లాలో 'స్వర్ణ భవిత' పేరుతో ఆటిజం బాధితులైన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా విద్య, వైద్యం, థెరపీ సేవలు అందిస్తున్నట్లు కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. చిత్తూరు జిల్లాలో 'ఒణఋఆఆ-డిజిటల్ స్కూల్ లెర్నింగ్' కార్యక్రమం కింద 22 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ఆధారిత డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నామని కలెక్టర్ సుమిత్ కుమార్ వివరించారు.

'ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్' పద్ధతిలో తక్కువ వర్షపాతం ఉన్న ప్రాంతాల్లోనూ సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నట్లు కర్నూలు జిల్లా కలెక్టర్ సిరి వివరించారు. ఈ విధానంలో జిల్లాలో ఇప్పటికే 1.94 లక్షల ఎకరాల్లో సాగు జరుగుతోందని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లాలో 'వేస్ట్ టూ వెల్త్' ప్రాజెక్టు ద్వారా వ్యర్థాల నుంచి 'గ్రీన్ గోల్డ్' బ్రాండ్‌తో సేంద్రియ ఎరువును తయారు చేస్తున్నట్లు కలెక్టర్ రాజాబాబు తెలిపారు. సత్యసాయి జిల్లాలో 'పునర్జీవం' ప్రాజెక్టు కింద బయోచార్‌తో భూసారాన్ని పెంచుతున్నామని, తద్వారా పర్యావరణాన్ని కాపాడుతున్నామని కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ వివరించారు.

### డ్రగ్స్, మహిళలపై వేధింపులు, రోడ్డు ప్రమాదాల నిర్మూలనే లక్ష్యం

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో భాగంగా ఎస్పీలు, కలెక్టర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో 'త్రిశూల్' పేరుతో ప్రత్యేక కార్యాచరణకు ఆయన శ్రీకారం చుట్టారు. 'జీరో డ్రగ్స్, మహిళలపై వేధింపుల పట్ల జీరో టాలరెన్స్, జీరో రోడ్డు ప్రమాదాలు' లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'త్రిశూల్' పేరుతో రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు, వ్యవస్థీకృతంగా సాగుతున్న వేధింపులపై ఉక్కుపాదం మోపాలని స్పష్టం చేశారు. ఈ అంశాలపై మంత్రుల కమిటీ లోతైన అధ్యయనం చేస్తుందని ఆయన తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణ కోసం ప్రతి జిల్లాకు సాంకేతిక పరిజ్ఞానం కలిగిన 30 మంది కానిస్టేబుళ్లను కేటాయించినట్లు వెల్లడించారు. గంజాయి సహా మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక క్యాలెండర్ రూపొందించి విస్తృత ప్రచారం కల్పించాలని, విశాఖపట్నం, తిరుపతి, అమరావతి నగరాల్లో డీ-అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉండటంపై ఆవేదన వ్యక్తం చేసిన సీఎం, ప్రతి ప్రమాదాన్ని క్షుణ్ణంగా ఆడిట్ చేసి, అందుకు గల కారణాలను విశ్లేషించాలని అధికారులను ఆదేశించారు.

గత రెండేళ్లలో రాష్ట్రంలో నేరాలు 14 శాతం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు 29.2 శాతం తగ్గాయని చంద్రబాబు వివరించారు. ప్రస్తుతం శిక్షల ఖరారు రేటు (కన్విక్షన్ రేటు) 47 శాతంగా ఉందని, దీనిని మరింత పెంచాలని సూచించారు. నేరం జరిగిన 30 నిమిషాల్లోపే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోవాలని, కేసుల సత్వర పరిష్కారానికి 'వన్ కోర్టు-వన్ కానిస్టేబుల్' విధానాన్ని పరిశీలించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# పింఛన్ దరఖాస్తుకు....16వ తేది వరకు మాత్రమే గడువు..!!

**.....పార్టీ నాయకులు చొరవతీసుకుని అర్హులతో దరఖాస్తు చేయించండి**

**...పార్టీ శ్రేణులను ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం**

**...ఈనెల 22న మంత్రి నారా లోకేష్ పర్యటనపై చర్చ**

**....పార్టీలకతీతంగా పింఛన్లు మంజూరవుతాయన్న ఎమ్మెల్యే సునీత**



**అనంతపురం సెప్టెంబర్ 11 తెలుగు స్వరం.** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 16వ తేదీ వరకు మాత్రమే గడువు ఉందని.. పార్టీ నాయకులు, కార్యకర్తలు చొరవ తీసుకుని అర్హులైన వారితో దరఖాస్తు చేయించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ఇదే అంశంపై ఆమె అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. కొత్త పింఛన్ల అంశంపై వారికి ఎమ్మెల్యే సునీత పలు సూచనలు చేశారు. మనం ఎక్కడికి వెళ్లినా..ఏ సమావేశం జరిగినా.. ఎక్కువ మంది పింఛన్లు అడిగే వారని గత వైసీపీ ప్రభుత్వంలో కొందరి పెన్షన్లను అన్యాయంగా తొలగించారన్నారు. ఈవిషయాన్ని తాము సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అసెంబ్లీలో కూడా చాలా సార్లు ప్రస్తావించామన్నారు. ఇప్పుడు 3లక్షల పింఛన్లు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారన్నారు. అయితే కొత్తగా వచ్చే పింఛన్లు అర్హులకు మాత్రమే అందేలా చూడాలన్నారు. ఇందులో పార్టీలు చూడకుండా అర్హులైన వారి చేత దరఖాస్తు చేయించాలన్నారు. సమయం తక్కువ ఉన్నందుకు పార్టీ శ్రేణులు చొరవ తీసుకోవాలన్నారు. బూత్ స్థాయి నుంచి పార్టీ శ్రేణుల ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని.. సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకునేలా సహాయం చేయాలన్నారు. కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జ్‌లు, నాయకులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. అర్హతకు అవసరమైన పత్రాలు లేదా ఏమైనా సందేహాలుంటే సచివాలయం లేక ఎంపీడీఓను సంప్రదించి స్పష్టత పొందాలని సూచించారు. ఇప్పటికే ఎస్ఐఆర్ తో పాటు ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కర్నీ ఆమె అభినందించారు. నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొనే ఏ సమస్య మీద అయినా తాము ఉన్నత స్థాయి వరకు తీసుకెళ్తున్నట్టు చెప్పారు. హౌస్ మ్యాపింగ్ అంశాన్ని కూడా అసెంబ్లీలో ప్రస్తావించామని.. త్వరలోనే అది కూడా వస్తే చాలా సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. మరోవైపు ఈనెల 22వ తేదీన నారా లోకేష్ రాప్తాడు పర్యటన ఉంటుందని ఎమ్మెల్యే సునీత తెలిపారు. చెన్నేకొత్తపల్లిలో నూతనంగా నిర్మించిన కస్తూరిబా పాఠశాల అదనపు భవనాలను ప్రారంభిస్తారన్నారు. అలాగే రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర విగ్రహాలను ప్రారంభించి సభలో పాల్గొంటారన్నారు. అనంతరం కార్యకర్తల సమావేశం నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు...

# పల్లెల దారిపై ... పల్లెకు దుద్దుకుంట సవాల్..!!





**పుట్టపర్తి, సెప్టెంబర్ 11 తెలుగు స్వరం.**

2029లో వైఎస్సార్సీపీ తిరిగి అధికారంలోకి వచ్చి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని పుట్టపర్తి సమన్వయకర్త దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో పుట్టపర్తి సమన్వయకర్త దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రమేష్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా నాయకులు కార్యకర్తలకు పార్టీ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను విస్మరించిందని, ప్రజలను మోసం చేస్తోందని ఆరోపిస్తూ వెన్నుపోటు పాలన పోస్టర్లను విడుదల చేశారు. రాబోయే మున్సిపల్, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ విజయదుందుభి మోగించేందుకు ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పుట్టపర్తి నియోజకవర్గంలో పేకాట, గంజాయి, అక్రమ మద్యం విచ్చలవిడిగా పెరిగిపోయాయని ఆరోపించారు. శాంతిభద్రతలు క్షీణించాయన్నారు. మల్లికాముల, ఒడిసి, అమడగూరు మీదుగా గూళూరు వరకు జాతీయ రహదారి తీసుకొస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి సవాల్ విసిరారు. ఆ రహదారి తేలేకపోతే వారు రాజకీయాల నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రమేష్ రెడ్డి, పుట్టపర్తి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డితో పాటు పుట్టపర్తి నియోజకవర్గంలోని 6 మండలాల కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## యథాతథంగా ఎక్సైజ్ ట్యాక్స్

-మొదటిపేజీ తరువాయి

రూ.5 లక్షలు, రూ.7.5 లక్షల ఫీజులను వసూలు చేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ప్రతి మద్యం దుకాణం, పర్మిట్ రూమ్ వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి చేసింది. అలాగే జిల్లాల్లోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయాల్లో ఏఐ ఆధారిత కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది.

## డీఎస్సీపై జగన్ విషం కక్కడం బాధాకరం

-మొదటిపేజీ తరువాయి

"వైఎస్సార్సీపీ ఐదేళ్ల పాలనలో భర్తీ చేసిన టీచర్ పోస్టులు సున్నా. చంద్రబాబు తొలి సంతకం డీఎస్సీపైనే. 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశారు. డీఎస్సీ ప్రక్రియను అడ్డుకునేందుకు సుమారు 300 కేసులు వేశారు. 300 కేసుల్లోనూ ప్రభుత్వాన్ని కోర్టులు తప్పుపట్టలేదు. డీఎస్సీపై ప్రతి ఆరోపణకు అధికారులు ఆధారాలతో సమాధానం ఇచ్చారు. టీచర్లపై ఒత్తిళ్లు, దాడులను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును 53 రోజులు జైలులో పెట్టారు. మూడేళ్లుగా సాగిన లీగల్ ప్రాసెస్ పూర్తయింది. చంద్రబాబుకు క్లీన్‌చిట్ వచ్చింది. త్వరలోనే కొత్త డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తాం"

జగన్ చెప్పిన అసత్యాలే మళ్లీ మళ్లీ చెబుతున్నారు: చెప్పిన అబద్దాలనే జగన్ మళ్లీ మళ్లీ చెబుతున్నారని శాప్ ఛైర్మన్ రవినాయుడు మండిపడ్డారు. డీఎస్సీపై ఉన్నతాధికారులు చెప్పినా జగన్‌కు అర్థం కావడం లేదన్నారు. డీఎస్సీ నియామకాల్లో తమకు అన్యాయం జరిగిందని ఏ ఒక్క అభ్యర్థి ఎవరూ ఫిర్యాదు చేయలేదని, కేవలం తన సొంత మీడియా సాయంతో బాధితులను సృష్టిస్తున్నారని ఆరోపించారు. క్రీడాకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీ తెచ్చిందని రవినాయుడు గుర్తు చేశారు.

అందులో భాగంగా మెరిట్ సాధించిన క్రీడాకారులకు ఎలాంటి పరీక్ష లేకుండానే ఉద్యోగాలు కల్పించేలా జీవో 4 తీసుకొచ్చామన్నారు. ఈ విధానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టినప్పుడు గానీ, జీవో జారీ చేసినప్పుడు గానీ జగన్ ఎందుకు మాట్లాడలేదు? అని ప్రశ్నించారు. డీఎస్సీని అడ్డుకోవడానికి జగన్ కుట్ర చేస్తూ 16 వేల మంది నిరుద్యోగ ఉపాధ్యాయుల భవిష్యత్తుతో రాజకీయ చెలగాటం ఆడుతున్నారని రవినాయుడు ధ్వజమెత్తారు.

నిరుద్యోగులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలన్నదే జగన్ లక్ష్యమని విమర్శించారు. నాలుగు నెలలుగా చెబుతున్న అవే ఆరోపణలను మళ్లీ రెండు గంటల ప్రెస్‌మీట్‌లో వల్లె వేశారని అధికారులు, విద్యాశాఖ మంత్రి ఇప్పటికే ఆధారాలతో వాస్తవాలను వెల్లడించినా కావాలనే పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. వైఎస్సార్సీపీ హయాంలో స్పోర్ట్స్ కోటాలో ఇచ్చిన ఉద్యోగాలు, వాటికి సంబంధించిన సర్టిఫికెట్లు, రికార్డులపై జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏపీపీఎస్సీ, గ్రూప్-1 వ్యవహారాలను డీఎస్సీకి ముడిపెట్టి నిరుద్యోగులను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు.

## నేతన్నలకు ఊరట

-మొదటిపేజీ తరువాయి



ఒంటరి మహిళ, దివ్యాంగులు, చేనేత సహా అన్ని రకాల పెన్షన్లకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో నేతన్న భరోసా పెన్షన్ కు దరఖాస్తు చేస్తుకుంటున్న నేతన్నలకు బ్యాంకు ఖాతాల స్టేట్ మెంట్ నిబంధన తీవ్ర ప్రతిబంధకంగా మారింది. మాస్టర్ వీవర్ దగ్గర పనిచేసే చేనేతలకు వ్యక్తిగతంగానే వేతనాలు చెల్లిస్తూ వస్తుంటారు. అటువంటి సమయంలో బ్యాంకు ఖాతాల స్టేట్ మెంట్ నిబంధన పెట్టడంతో చేనేతలు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఇదే విషయమై పలువురు నేతన్నలు, చేనేత సంఘాల ప్రతినిధులు మంత్రి సవిత దష్టికి సమస్యను తీసుకొచ్చారు. తక్షణమే ఆమె స్పందించి, సీఎం చంద్రబాబునాయుడు దష్టికి చేనేతల సమస్యను తీసుకెళ్లారు. బ్యాంకు ఖాతాల స్టేట్ మెంట్ నిబంధనను సడలించాలని సీఎం చంద్రబాబు ఆదేశించడంతో, అర్హులైన చేనేతలందరికీ నేతన్న భరోసా పెన్షన్లు అందజేసే అవకాశం కలిగిందని మంత్రి సవిత తెలిపారు. నూతన పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే నేతన్నలు బ్యాంకు ఖాతా స్టేట్ మెంట్ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. 50 ఏళ్లు నిండిన నేతన్నలందరికీ నేతన్న భరోసా పెన్షన్లు అందజేస్తామని, అర్హులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు. ఆయా జిల్లాల చేనేత, జౌళి శాఖాధికారులు బ్యాంకు ఖాతాల స్టేట్ మెంట్లు లేకున్నా దరఖాస్తులు తీసుకోవాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వ నిర్ణయంతో వేలాది మంది నేతన్నలకు ఉపశమనం కలగనుందని మంత్రి సవిత తెలిపారు. నేతన్నలకు ఆర్థిక మేలు చేకూర్చడమే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 85 వేల మందికిపైగా నేతన్నలకు నేతన్న భరోసా పెన్షన్ పథకం కింద రూ.4 వేలు చొప్పున అందజేస్తున్నామన్నారు. ఉచిత విద్యుత్, నేతన్నల సేవలో పథకం కింద ఏడాదికి రూ.25 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని మంత్రి సవిత గుర్తు చేశారు.

## కరువు నేలలకు కొత్త జీవం..!!



-మొదటిపేజీ తరువాయి

చేస్తామని, తద్వారా నేలలో సూక్ష్మజీవుల కార్యకలాపాలు పెరిగి నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. శుద్ధి చేసిన బయోచార్‌ను నామమాత్రపు ధరకే రైతులకు అందించనున్నట్లు తెలిపారు.

అనేక శాఖల సమన్వయంతో అమలు

ప్రాజెక్ట్ అమలులో వ్యవసాయ శాఖ, పంచాయతీరాజ్, డి ఆర్ డి ఏ తో పాటు స్థానిక యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సాంకేతిక, నాలెడ్జ్ ఎక్స్‌పర్టైజ్ కోసం ఐ ఐ టి గువాహటి ఆధారిత 2.డీ ఓ సంస్థతో ఒప్పందం చేసుకున్నట్లు వెల్లడించారు.లిఅలాగే యు కే కి చెందిన రేయిన్‌బోహన్ సంస్థతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిందని, 'ప్లాన్ భూ' వేదిక ద్వారా ప్రాజెక్టుకు ఎండ్-టు-ఎండ్ మానిటరింగ్ నిర్వహించి 800 కార్బన్ క్రెడిట్స్ సాధించే దిశగా ప్రణాళిక రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు.

రైతులకు, నేలకు బహుళ ప్రయోజనాలులి

లిబయోచార్‌ను నేలలో వినియోగించడం ద్వారా నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం పెరగడంతో పాటు నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని కలెక్టర్ వివరించారు. బయోచార్ నేలలో దీర్ఘకాలం నిలిచి కార్బన్‌ను స్థిరీకరించగలదని తెలిపారు.లిసెరీకల్చర్‌లో మల్బరీ ఆకుల నాణ్యత, కకూన్ బలం పెరగడంతో 20--25 శాతం వరకు దిగుబడి పెరిగినట్లు కేస్ స్టడీస్‌లో వెల్లడైనట్లు తెలిపారు. మిల్లెట్ వంటి పంటల్లోనూ మొక్కల పెరుగుదల, టిల్లర్ల సంఖ్య వంటి అంశాల్లో గణనీయమైన మెరుగుదల నమోదైనట్లు శాస్త్రీయ పరిశీలనల్లో గుర్తించినట్లు పేర్కొన్నారు.కరువు ప్రాంతంలో వ్యవసాయ వ్యర్థాలను వనరులుగా మార్చి.. నేలకు జీవం పోసి.. రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా 'ప్రాజెక్ట్ పునర్జీవనం' ఒక వినూత్న కార్యక్రమంగా నిలుస్తుందని కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు.

## కలెక్టర్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి సవిత



**పెనుకొండ సెప్టెంబర్ 11 తెలుగు స్వరం:** అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుతున్న 8వ కలెక్టర్ కాన్ఫరెన్స్‌లో శుక్రవారం రెండో రోజు బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవిత పాల్గొన్నారు. సహచర మంత్రులు, జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో కలిసి ఆమె సమావేశానికి హాజరయ్యారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన పాలన అందించడం, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం వంటి అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. జిల్లాల వారీగా అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, ప్రభుత్వ పథకాల అమలు తీరు, ప్రజలకు అందుతున్న సేవలపై అధికారులు సమీక్షించారు. బీసీ సంక్షేమం, చేనేత మరియు జౌళి రంగాల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల అమలుపై కూడా మంత్రి సవిత అధికారులతో చర్చించినట్లు సమాచారం. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో సూచించినట్లు తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా జిల్లాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేయడంపై కలెక్టర్ కాన్ఫరెన్స్‌లో దిశానిర్దేశం చేశారు.

## గోరంట్ల ఎస్సీ కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు స్థల పరిశీలన



**గోరంట్ల, సెప్టెంబర్ 11 తెలుగు స్వరం:** పట్టణంలోని ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారానికి బోరు వేసి మోటారు ఏర్పాటు చేసినప్పటికీ విద్యుత్ కనెక్షన్‌కు అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు స్థలం లేకపోవడంతో సమస్య తలెత్తింది. రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, ఈడబ్ల్యూఎస్ శాఖల మంత్రి సవిత ఆదేశాల మేరకు కూటమి నాయకులు, సిక్స్‌మెన్ కమిటీ సభ్యులు శుక్రవారం ఎస్సీ కాలనీలో స్థల పరిశీలన చేపట్టారు.కాలనీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలాన్ని పరిశీలించి కేటాయించారు. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పూర్తయితే బోరు మోటారుకు విద్యుత్ కనెక్షన్ అందించి కాలనీ ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని నాయకులు తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి మంత్రి సవిత తక్షణమే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గురుస్వామి, సిక్స్‌మెన్ కమిటీ సభ్యులు గిరిధర్ గౌడ్, షేక్ అజ్మతుల్లా, నిమ్మల శ్రీధర్, బీ. రే. వేణుగోపాల్ రాయల్, జయరామ్, బీజేపీ మండల అధ్యక్షుడు బోయ లక్ష్మీనారాయణ, బొట్టు శ్రీనివాసులు, జనసేన జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్, బీజేపీ ఎస్సీ సెల్ నాయకులు నరసింహులు, శేషు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## తోటగిరి వీధిలో తాగునీటి సమస్యకు పరిష్కారం



**పెనుకొండ సెప్టెంబర్ 11 తెలుగు స్వరం:** పట్టణంలోని తోటగిరి వీధి ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ సతీష్‌కుమార్, పట్టణ టీడీపీ కన్వీనర్ శ్రీరాములు, టీడీపీ నాయకులు నూతన బోరు వేయించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. తోటగిరి వీధిలో తాగునీటి ఇబ్బందులను కాలనీవాసులు తమ దృష్టికి తీసుకురావడంతో మంత్రి సవితమ్మ సూచనల మేరకు వెంటనే చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. బోరు అందుబాటులోకి రావడంతో స్థానికుల తాగునీటి కష్టాలు తొలగనున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించిన మంత్రి సవితమ్మకు, మున్సిపల్ అధికారులకు, టీడీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు త్రివేంద్ర, బాబుల్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, పులుగూర శ్రీనివాసులు, కోమటి నంజప్ప, గోపికృష్ణ, బోయ నంజుండ, సలీం బాషా, ఫారూఖ్, షమూయిల్, నజీర్, ముత్యాల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మమ్మ చరిత్ర పుస్తకవిష్కరణ...



**పుట్టపర్తి డెస్క్, 10 సెప్టెంబర్, తెలుగు స్వరం** పవిత్ర చాటిన తిమ్మమాంబ చరిత్ర పుస్తక ఆవిష్కరణను స్థానిక కదిరి ఎన్జీవో హోం నందు శుక్రవారం ఉదయం వైభవంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మేడిశెట్టి చంద్రశేఖర్ అధ్యక్షత వహించి చిన్నారులైన హిమబిందు చరిత గారు ప్రార్థన గీతముతో ప్రారంభించారు. తిమ్మమాంబ పుస్తక రచయిత గంగరాజు గారి కృషిని పుస్తకంలో రచించిన పురాతన చరిత్రలోని అంశాలను వక్తలు మాట్లాడారు. వీరిలో విశ్రాంత ఉపాధ్యాయుడు నరసింహారెడ్డి తిమ్మమాంబ చరిత్రలను విపులంగా సభికులకు విసదీకరించి పాఠకులను రంజింపజేశారు అలాగే మరొక భక్త దస్తగిరి స్వాముల వారు పురాతన ఆలయాల చరిత్ర ప్రదేశాలను గురించి విపులంగా తెలిపారు ఆ తరువాత రచయిత సీనియర్ జర్నలిస్ట్ టిడి జయరామిరెడ్డి రచయిత గంగరాజు మనోగతా అన్ని వివరించి కవితలు వినిపించారు పుస్తకాల పటణము వల్ల ఎన్నో ఆధ్యాత్మిక సమాజ విషయాలుతెలుసుకొనవచ్చునని నల్లచెరువు జడ్పిటిసి సభ్యులు అబ్దుల్ ఖాదర్ అన్నారు గూటి బైయలు తిమ్మమ్మ మర్రిమాను సర్పంచ్ విష్ణుమూర్తి కమిటీ సభ్యులునారాయణస్వామి రచయిత సుపుత్రులు భక్తుల విశ్వేశ్వర్ భక్తుల నారాయణ ప్రసాద్, ధర్మ శ్రీనివాస్ , తదితరులు ప్రసంగించారు ఇంకా ఈ కార్యక్రమములోజర్నలిస్టులు బాబా ఫక్రుద్దీన్ కె రామచంద్ర నజీర్ అహ్మద్ వేమా న్యూస్ వే టు న్యూస్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో వైకాపా విజయం తథ్యం

## వైకాపా ఇంచార్జ్ మక్బుల్ భాష....





**కార్యకర్తల కోసంనా ప్రాణాలైనా ఇస్తా కదిరి వైకాపా ఇంచార్జ్..!!**

**పుట్టపర్తి పుట్టపర్తి,, డెస్క్ సెప్టెంబర్ 10 తెలుగు స్వరం** కదిరి నియోజకవర్గంలో స్థానిక సంస్థ ఎన్నికల్లో వైకాపా పార్టీ విజయం తథ్యమని కదిరి వైకాపాసమన్వయకర్త బి.ఎస్.మక్బూల్ పేర్కొన్నారు. కదిరి వైకాపా పార్టీ కార్యాలయంలో శుక్రవారం స్థానిక సంస్థ ఎన్నికలపై ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు సమష్టిగా కృషి చేయాలి.గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసి,ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలని పిలుపునిచ్చారు.పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా నిలవడం,వారి కష్టసుఖాల్లో తోడుగా ఉండటం నా బాధ్యత. కార్యకర్తను కాపాడుకోవడం అంటే పార్టీని కాపాడుకోవడమే. ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని శ్రీ బి.ఎస్. మక్బూల్ గారు భరోసా ఇచ్చారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండా ప్రతి గ్రామంలో ఎగరేలా మనమంతా ఐక్యంగా,సమన్వయంతో ముందుకు సాగుదాం. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చిన్నచిన్న విభేదాలను పక్కనపెట్టి ప్రతి నాయకుడు,ప్రతి కార్యకర్త ఒక్కతాటిపైకి వచ్చి సమష్టిగా పనిచేయాలని అన్నారు.కూటమి ప్రభుత్వ వైఫల్యాలు,ఎన్నికల హామీల అమలులో జాప్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా కార్యకర్తలుభయ పడకుండా ఐక్యంగా పనిచేసి ప్రజలకు అండగా నిలవాలి.ప్రతి గ్రామంలో పార్టీ జెండా బలంగా ఎగరాలిప్రతి కార్యకర్త ప్రజలకు అందుబాటులో ఉండాలి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని మక్బూల్ గారు పిలుపునిచ్చారు. 16 లక్షల కార్యకర్తల సైన్యమే వైఎస్సార్‌సీపీకి బలం. ప్రతి కార్యకర్త పార్టీకి వెన్నెముకగా నిలుస్తూ, ప్రజల సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు పార్టీ గుర్తింపు కార్డులు అందించి,వారి గౌరవాన్ని మరింత పెంచే దిశగా ముందుకు సాగాలి అని పేర్కొన్నారు. అనంతరం పార్టీ శ్రేణులకు ఐడీ గుర్తింపు కార్డులను పంపిణీ చేసి,ప్రతి కార్యకర్త పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో అందుబాటులో ఉండాలని అలాగే ఈ గుర్తింపు కార్డులు కల్గిన కార్యకర్తలు భవిష్యత్తులో పార్టీ నుంచి అనేక ప్రయోజనాలు ఉంటాయని కదిరి వైకాపా ఇంచార్జ్ మక్బూల్ భాష తెలిపారు.

# సోమందేపల్లి లో 17 న వినాయక నిమజ్జనం





**--- బుధవారం వారపు సంత**

**-- తహశీల్దార్, ఎస్ఐ, ఎంపీడీఓ**

**సోమందేపల్లి, సెప్టెంబర్ 11 తెలుగు స్వరం:** ఈ నెల 17 న వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహశీల్దార్ మారుతి, ఎస్ఐ సుధాకర్ యాదవ్, ఎంపీడీఓ వెంకటలకమ్మ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో వినాయక కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా నిర్ణయించిన విధంగా హిందూపురం మరియు కదిరి ప్రాంతాల్లో 5వ రోజున కాకుండా 7వ రోజున నిమజ్జన కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో, ప్రజల కోరిక మేరకు సోమందేపల్లి మండలంలో కూడా వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని గురువారం(17న) నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిమజ్జన ఊరేగింపులో డీజే లకు అనుమతి లేదని తెలిపారు. భక్తి శ్రద్ధలతో భజన, మేళతాళాల మధ్య నిమజ్జనం చేసుకోవాలని కోరారు. సోమందేపల్లి చెరువులో నిమజ్జనం నిర్వహించాలని తెలిపారు.

**వారపు సంత బుధవారం(16న)**

గురువారం వినాయక నిమజ్జన కార్యక్రమం జరగనున్నందున, సాధారణంగా గురువారం నిర్వహించే వారపు సంతను ఒకరోజు ముందుగా --- బుధవారం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. కావున వ్యాపారులు, రైతులు, ప్రజలు ఈ మార్పును గమనించి బుధవారం జరిగే వారపు సంతకు అనుగుణంగా తమ కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవాలని అధికారులు కోరారు.

# ఘనంగా జాతీయ హిందీ దినోత్సవం..







**పుట్టపర్తి, డెస్క్: సెప్టెంబర్ 10 తెలుగు స్వరం,** స్థానిక పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాండ్లపెంట యందు ప్రధానోపాధ్యాయులు శ్రీ ప్రసాద్ అధ్యక్షతన జాతీయ హిందీ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14వ తేదీన జాతీయ హిందీ దినోత్సవంజరుపుకుంటారు ఈ సంవత్సరం వినాయక చవితి పండుగ ఉండడం వలన ముందస్తుగా హిందీ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయులు చిన్నప్పయ్య మరియు చెన్నూరు తాహెర్ వలి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర సంగ్రామ సమయంలో లో హిందీ భాష ముఖ్యమైన పాత్రను పోషించిందని ఆ కాలంలో కేంద్ర స్థాయిలో తీసుకునే నిర్ణయాలు దేశం నలుమూలల చేరాలంటే ఒక భాష అవసరం ఉందని ఆ పనిని భారతదేశంలోని ఎక్కువ రాష్ట్రాలలో మాట్లాడే హిందీ చేయగలరని భావించి అప్పటినుండి మహాత్మా గాంధీజీ గారు భారత దేశ స్వాతంత్ర సంఘంతో పాటు హిందీ యొక్క ప్రచారాన్ని కూడా నిర్వహించారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత 1949, సెప్టెంబర్ 14 న రాజ్యాంగ ఆర్టికల్ 343(1) ప్రకారం హిందీని రాజ భాషగా మరియు దేశ భాషగా గుర్తింపు కల్పించారు. ఆ రోజు నుండి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14న దేశవ్యాప్తంగా హిందీ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈరోజు హిందీ భాష దేశంలోనే కాకుండా విదేశాలలో కూడా ప్రాముఖ్యతను సంతరించుకున్నది కావున జనవరి 10వ తేదీన అంతర్జాతీయ హిందీ దినోత్సవం గా ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. హిందీ నేర్చుకుంటేభారతదేశంలోని ఏ మూలకైనా వెళ్లి వ్యాపారాలు చేసుకోవచ్చని, ముఖ్యంగా కేంద్ర స్థాయిలో రాజకీయ నాయకులు కూడా హిందీ భాష లో మాట్లాడినట్లయితే మన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం స్పష్టమైన సమస్యలను తెలియజేసి, ఎక్కువ నిధులు సాధించ గలరని అనేక సందర్భాల్లో వారే తెలియజేయడం జరిగినది, ఐఏఎస్, ఐపీఎస్ లాంటి జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి అధికారులు సైతం హిందీ భాష నేర్చుకొని దేశంలోని ఏ మూలలో అయినా ఉద్యోగంచేయగలుగుతున్నారు. కావున విద్యార్థులు చక్కగా బహుభాషలు నేర్చుకోవడం చాలా అవసరం అని వారికి తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, పద్య పఠనం, కవిత గానం మరియు డ్రాయింగ్ నందు పోటీలు నిర్వహించి వారికి బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో కటారుపల్లిఉపాధ్యాయులు విశ్వనాథ్రెడ్డి, ఓబుల్ రెడ్డి, పిటిఎంమురాధ్వలి, నరసింహారెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి,ఉమమహేశ్వర,రాజశేఖర్,రాజా రత్నం, ప్రసన్నలక్ష్మి, హరిప్రసాద్,బాబు, శేషు,తదితర పాల్గొన్నారు.

## నేతన్నలకు ఊరట

-మొదటిపేజీ తరువాయి

వ్యక్తిగతంగానే వేతనాలు చెల్లిస్తూ వస్తుంటారు. అటువంటి సమయంలో బ్యాంకు ఖాతాల స్టేట్ మెంట్ నిబంధన పెట్టడంతో చేనేతలు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఇదే విషయమై పలువురు నేతన్నలు, చేనేత సంఘాల ప్రతినిధులు మంత్రి సవిత దృష్టికి సమస్యను తీసుకొచ్చారు. తక్షణమే ఆమె స్పందించి, సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి చేనేతల సమస్యను తీసుకెళ్లారు. బ్యాంకు ఖాతాల స్టేట్ మెంట్ నిబంధనను సడలించాలని సీఎం చంద్రబాబు ఆదేశించడంతో, అర్హులైన చేనేతలందరికీ నేతన్న భరోసా పెన్షన్లు అందజేసే అవకాశం కలిగిందని మంత్రి సవిత తెలిపారు. నూతన పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే నేతన్నలు బ్యాంకు ఖాతా స్టేట్ మెంట్ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. 50 ఏళ్లు నిండిన నేతన్నలందరికీ నేతన్న భరోసా పెన్షన్లు అందజేస్తామని, అర్హులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు. ఆయా జిల్లాల చేనేత, జౌళి శాఖాధికారులు బ్యాంకు ఖాతాల స్టేట్ మెంట్లు లేకున్నా దరఖాస్తులు తీసుకోవాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వ నిర్ణయంతో వేలాది మంది నేతన్నలకు ఉపశమనం కలగనుందని మంత్రి సవిత తెలిపారు. నేతన్నలకు ఆర్థిక మేలు చేకూర్చడమే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 85 వేల మందికిపైగా నేతన్నలకు నేతన్న భరోసా పెన్షన్ పథకం కింద రూ.4 వేలు చొప్పున అందజేస్తున్నామన్నారు. ఉచిత విద్యుత్, నేతన్నల సేవలో పథకం కింద ఏడాదికి రూ.25 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని మంత్రి సవిత గుర్తు చేశారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A5612 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881